అడల్ట్స్ ఓన్లీ కథ! A

# శిక్ష


**సి.ఎస్.లలిత**

రాత్రి..నిశీధి కల పాలకు స్వాగతం పలు కుతూ జగతికి చీక ి ముసుగు కప్పింది. ఆ వీధిలో మసక మస గా ఉన్న వీధి దీపాల వెలుతురులో పిట్టలకోసం మాటువేసిన బోయ వానిలా రాత్రికి సుఖాన్ని అందించే ఆడదాని కోసం...పచార్లు చే స్తా ఆత్రంగా ఎదురుచూస్తున్నాడు అతను. ఇంట్లో తెరిచివున్న టికీలోంచి అతన్నే గమనిస్తున్నాను నేను.

ఈ ఆరేళ్ళకాలంలో అ కనిలో చెప్పుకోదగ్గ ార్పేమీ రాలేదు. కాస్త వళ్ళు చేసా డంతే. అయినా అతన్ని నేనెలా మరచిపోగలను? చీకటి నీడలమాటున అతనికి శరీరసుఖాన్ని అందించ నుగా! కానీ, నన్ను మాత్రం అతను గుర్తుపట్టకపోవచ్చు. ఎందుకంటే...ఆనాడు తని దృష్టంతా అతని శరీరదాహం తీర్చుకోవడం మీదే ఉంది కాబట్టి.

అయినా...కాలం తెచ్చిన వ ర్పువల్ల ఇపుడు నాలోనూ...చాలా మార్పు వ ్చింది. ఆహారం లేక ఆరోజుల్లో...పీలగా...ఎ డిన శరీరంతో, కళ కప్పిన శరీరఛాయతో నా రూపం వుంపేది. అం నులో...పదిహేను రోజులనుంచి పట్టి పీడిం చిన జ్వరంతో నడవడానికి కూడా ఓపిక లేని స్థితిలో అతనికి ఆ రాత్రి శరీరాన్ని అప్ప గించాను నేను.

ఇప్పుడు కాస్త వళ్ళు చేసి దబ్బపండు ఛాయతో నిండుగా ఉన్న నన్ను అతను గుర్తుపట్టకపోవచ్చు. వీధిలో వున్న ఆరుగురు అమ్మాయిలు బయటకు వెళ్ళిపోయారని తెలుసు నాకు. అతను అక్కడ ఎంతసేపు తచ్చాడినా...ఈ రాత్రికి అతనికి అమ్మాయి దొరకదు గాక దొరకదు. ఈ రాత్రి ఎలాగైనా సద్వినియోగపరుచు కోవాలన్న తలంపు నాలో కలిగింది. ఆ నిర్ణయానికి రాగానే



పైకి లేచాము. గబగబా ముఖం డుక్కుని సిల్క్‌చీర కట్టి ఫెర్ఫ్యూమ్ స్ప్రే చేసుకున్నాను. మల్లెలు తలనిం తురుముకున్నాను. పెదవులకి లైట్‌గా లిప్‌స్టిక్ వేసుకుని బయటికొచ్చా ను. వీధి చివర తచ్చాడుతున్న అతని వద్దకు నడిచాను.

''వస్తారా?'' మొదట నేనే అ గాను.

అందుకోసమే ఎదురుచూస్తు అతను ''రేటెంత?'' అని అడిగాడు.

నా రేటు చెప్పాను నేను.

''ఎక్కడికెళదాం?'' నా దగ్గ కి అడుగులు వేస్తూ అడిగా డు.

''మీ ఇష్టం'' చెప్పాను నేను.

ఇద్దరం వీధి మొదట్లోకి నడిచా రిక్షా కోసం.

అక్కడ కునికిపాట్లు పడుతున రిక్షావాడ్ని లేపి లాడ్జి పేరు చెప్పాడు.

ఆ రాత్రికి సింగిల్‌రూమ్ బుక్ సాడు. ''నీకు బీరా? విస్కీనా?'' అడిగాడు సర్వర్‌కు ఆర్డర్ చెబుతూ.

''విస్కీ'' అని చెప్పాను.

రెండు ఫుల్ బాటిల్స్ విస్కీ, స డా, తినడానికి చికెన్ బిర్యానీ తెప్పించాడు. నన్ను అతను గుర్తుపట్టన ట్లుంది. అయినా...రోడ్డు ప్రక్కన ఓ రాత్రి శరీరంతో సుఖం పంచుకున్నంత మాత్రాన గుర్తుపెట్టుకోవాలని రూలేం లేదుగా! శరీరంలోని తపన తీరా గుర్తుపెట్టుకోవాల్సిన అవసరమూ లేదు కదా!

మరి నాకో?...నాకెందుకు గు ర్తున్నాడీ మనిషి? ఎందుకంటే ఆరేళ్ల క్రితం అతనితో గడిపిన ఆ రాత్రిని నేను మరచిపోలేను కాబట్టి. అవును. నేను మరచిపోలేను. అందుకే జన్మలో క్కడా ఎవరితోనూ గడప విధంగా..జీవితాంతం గుర్తుంచు నేలా...ఈ అనుభవం అతని మన పొరల్లో శాశ్వతం అయ్యేలా చేయా.

రెండు పెగ్గులు మాత్రం త్రాగా నేను. అతను బాటిల్ ఖాళీ చేసాడు. తరువాత పైకి లేచాడు. నా భుజంపై చేయి వేసాడు. అప్పు న్నాడు ''నిన్ను ఎక్కడో చూసినట్లుంది'' అని. నేను కంగారుపడ దు. అంత అవసరమూ లేదు. నన్ను ఎప్పుడు చూసాడో అతనికి గుర్తు నంత మాత్రాన కొంపలేమీ మునిపోవు. అయినా...ఫుల్‌గా త్రాగివు న్న ఆ స్థితిలో నన్ను ఎక్కడో చూసినట్లు గుర్తురావడం కాస్త ఆశ్చర్యం కలిగించింది.

''ఎక్కడో...చూసి ఉంటారు'' అన్నాను నేను చిన్నగా నవ్వుతూ.

''పద..పద'' అంటూ బెడ్‌వైపు డిపించాడు.

''మరి నా డబ్బు?'' అడిగాను ను.

''పనయ్యాక ఇస్తా...'' ఆత్రంగ దాడిచేస్తూ అన్నాడు.

ఆరోజు రాత్రికూడా ఇలాగే...ఇ జవాబు చెప్పాడు. చిన్నగా నవ్వుకు న్నాను నేను. నడుం ముడతలో చెయ్యేసి చిన్నగా నొక్కాడు. స్పం న చచ్చిన శరీరమేగా...

విస్కీ మత్తు పూర్తిగా తలకెక్కడంతో అతనిలోని పురుషుడు విజృంభించాడు.

ఎప్పుడో...తెల్లవారుఝామున నాలుగు గంటలకి అలసిపోయి మత్తుగా నిద్రలోకి జారిపోయాడు. ఓ అర్ధగంట తరువాత లేచి వంటికి చీర చుట్టుకున్నాను. నా హ్యాండ్‌బ్యాగ్‌లోని పేపర్, పెన్ తీసుకుని రాయాలనుకున్న నాలుగువాక్యాలు నీట్‌గా రాసి అతనికి కనబడేటట్లు ఎదురుగా టేబుల్‌పై ఉంచాను. తలుపు గడియ తీసుకుని తృప్తిగా...ఆనందంగా ఇంటివైపు దారి తీసాను. అప్పుడు...తెరలు తెరలుగా నవ్వొచ్చింది నాకు. ఆరేళ్ళక్రితం ఆరోజు ఆ రాత్రి అతనితో గడిపిన ఆ అనుభవం గుర్తొచ్చింది. మృత్యువుతో, ఆకలితో, జ్వరంతో ఆఖరిక్షణాల్లో పోరాడిన పాప ముఖం కనుల ముందు మెదిలింది.

మరచిపోదామన్నా...మరువలేనిది ఆ అనుభవం...నిదురలో సైతం నన్ను తట్టిలేపుతుంది ఆ అనుభవం.

నన్ను కన్న తల్లిదండ్రులెవరో నాకు తెలియదు. ఊహ తెలియని వయసులో రోడ్లపై తిరుగుతూ, అడుక్కుని కడుపు నింపుకునేదాన్ని. వయసు వచ్చాక మరోమార్గం లేక ఆకలితో మండే కడుపును నింపుకునేందుకు నా శరీరాన్ని విటులకు అమ్మటం ప్రారంభించాను. ఎవరివల్ల గర్భం కలిగిందో గానీ...నా ప్రమేయం లేకనే ఓ ముద్దుపాపాయి ఈ లోకాన అడుగిడి అనాథ అయిన నన్ను తల్లిని చేసింది.

కన్నతల్లికి బిడ్డ చేదు కాదు కదా! బిడ్డను చూసుకుంటూ...బేరాలు తగిలినపుడు వెళ్తూ...జీవనం సాగిస్తున్నాను. అపుడు పాపకు పదినెలల

## మగవాళ్ళ మూడ్స్

'క్షణక్షణముల్ జవరాండ్ర చిత్తముల్' అని ఆడవాళ్లనంటారు కానీ, నిమిషానికోసారి మూడ్ మారిపోయే లక్షణం ఆడవాళ్ళ కన్నా మగవాళ్లలో ఎక్కువని ఇటీవల జరిపిన పరిశోధనల్లో తేలింది. ఏ నిమిషంలో కోపం వస్తుందో, ఎప్పుడు చిర్రుబుర్రులాడతారో తెలియని కొందరు మగాళ్లని పరిశీలిస్తే వారి మూడ్స్ మారిపోవడానికి కారణాలు తెలిశాయి. సహజంగానే మగవారి రక్తంలోని టెస్టోస్టిరాన్ శాతం ప్రతీ పావుగంటకోసారి మారిపోతూ ఉండడమే అని తెలిసింది. టెస్టోస్టిరాన్ శాతం సడెన్‌గా పెరిగినపుడు వారికి అనవసరమైన కోపం, చిరాకు, విపరీతమైన సెక్స్ వాంఛలూ కలుగుతాయట.



ఇలాంటి మూడీ భర్తలని హేండిల్ చెయ్యడానికి వారి భార్యలకి శాస్త్రవేత్తలు కొన్ని ఉపాయాలని కూడా చెబుతున్నారు. కారణం లేకుండా చిరాకుపడి, యుద్ధానికి దిగే మగవాళ్ళకి ఆ సమయంలో వాదనని పెంచకుండా వాళ్ళనొక పదినిమిషాలపాటు ఒంటరిగా వదిలేస్తే చాలు...ఆ పదినిమిషాల్లో వారి రక్తంలోని టెస్టోస్టిరాన్ మామూలుస్థాయికి చేరి వాళ్ళు మామూలు మూడ్‌లోకి వచ్చి జరిగింది మర్చిపోతారు అంటున్నారు.

వాళ్ల మూడ్‌ని డైవర్ట్ చేయడానికి మరో ముఖ్యమైన మార్గం ఆ సమయంలో వారిని నెమ్మదిగా నవ్వుతూ దగ్గరికి తీసుకుని, సెక్స్‌పరంగా ప్రేరేపించడం మంచిదని వారు చెబుతున్నారు. సెక్స్ వాంఛ తీరాక రక్తంలోని టెస్టోస్టిరాన్ మామూలుస్థాయికి చేరి మామూలు మనుషులవుతారు. మూడీగా ఉండే మొగుళ్లతో బాధపడే ఇల్లాళ్ళు ఈ ఈ చిట్కాలు పాటిస్తే వారి వైవాహిక జీవితం ఆనందమయమవుతుంది.

–ఎ.మురళీకృష్ణ

ఏయుస్సు. మాయదారి మలేరియ ా జ్వరం నాకు వచ్చి, పాపకోనూ ప్రవేశం
చింది. అప్పటికి జ్వరం వచ్చి పది ానురోజులు. తిండిలేదు. బేరాలు
చూసుకునే ఓపికలేదు. పాపకు ః లపాడి ఆఖరి స్పూను కూడా అయిపో
యింది. కొనేందుకు చేతిలో చిల్లి వ్వ కూడా లేదు. కనీసం ఓ బేరం
చూసుకుంటే పాపని డాక్టరు దగ్గ కి తీసుకెళ్లి చూపించవచ్చు పాలడబ్బా
కొనవచ్చు అని ఆలోచించి లేని ఓ క తెచ్చుకుని తయారై వీధిలో క్రీనీడలో
నిలబడ్డాను. ఆ సమయాన నా ద రికి వచ్చి 'వస్తావా' అని అడిగాడు ఈ
మనిషి. మాట్లాడే ఓపిక కూడా లే ) నేను 'ఊ' అన్నాను.

''ఎంత?'' ప్రశ్నించాడు.

''రెండు వందలు'' చెప్పాను నేను.

''ఎక్కడికెళదాం?'' అడిగాడు.

''ఇంట్లో పాప జ్వరంతో ఉంది. ఎక్కడికో దూరంగా వెళితే ఎప్పటికో తిరిగివస్తే పాప ఏమవుతుందో ఏమో? అయినా నేను అడుగులేసి అడుగు వేసే పరిస్థితిలో లేను. అందుకే ''ఇదిగో అక్కడ కనిపించే పార్కు పక్కన పచ్చిక ఉంది. అక్కడికెళదాం'' చెప్పాను లేని ఓపిక తెచ్చుకుని.

''పద'' అని హుషారుగా దారితీశాను.

''డబ్బు?'' అడిగాను.

''పనయ్యాక ఇస్తాను'' అన్నాడు.

సరే. అని ముందుకు అడుగువేసాను భారంగా.

అలాగే పెనంలా కాలిపోతున్న శరీరాన్ని అతనికి అప్పగించాను. జ్వరంతో వేడిగా ఉన్న శరీరం అతనికి ఇంకా వెచ్చదనం అందించినట్లుంది.

రెచ్చిపోయిన అతని శరీరం చల్లబడకుండా వెచ్చదనాన్ని మరలా-మరలా నింపుకుంటూనే ఉంది. నాలోని ఓపిక పూర్తిగా సన్నగిల్లాక పైకి లేవలేకపోయాను. వళ్ళంతా పచ్చిపుండులా తయారిపోయింది.

''డబ్బు''... అవసరార్థం నూతిలోంచి వెలికివచ్చింది నా స్వరం.

నాచేతిలో రెండు నోట్లుంచి 'విజిల్' వేసుకుంటూ వెళ్ళిపోయాడు అక్కడ్నుంచి. పాప ముఖం కళ్లముందు కదలడంతో... బరువుగా మొద్దులా ఉన్న శరీరంలోని ఒక్కో భాగాన్ని బలవంతంగా కదిలించి ఎట్టకేలకు అతికష్టమ్మీద లేచి నిలబడ్డాను. చిన్నగా నడిచి చీకట్లోంచి వెలుగులోకి వచ్చాను. గుప్పిట్లో ఉన్న నోట్లని ఆత్రంగా పరిశీలించాను. నా ముఖం తెల్లబోయింది రెండు తెల్లకాగితాలు నా చేతిలో ఉన్నాయి. అతను చేసిన మోసం అర్థమయింది. నీరసంగా పడుతూ... లేస్తూ నడిచి ఇంటికి చేరుకున్నాను.

నే వెళ్లేసరికి పాప మూలుగుతోంది హృదయవిదారకంగా. కాసిని నీళ్ళు తెచ్చి నోట్లో పోసాను. పాప గొంతులో నుంచి టక్..టక్... అనే శబ్దం వెలువడింది. కాసేపటికి దీనంగా చూస్తున్న పాప కనుల్లోని చలనం ఆగిపోయింది

ఏడ్చేందుకు కూడా నాలో ఓపిక లేపోయింది. తెల్లవారాక ఇరుగుపొరుగ వచ్చి పాపశరీరాన్ని తీసికెళ్లి మట్టిలో కలిపేశారు.

తరువాత నేను కోలుకోవడానికి ఓ సంవత్సరకాలం పట్టింది. కాలం కలిసి వచ్చి మంచి బేరాలు పట్టి డబ్బు బాగా సంపాదించాను. డబ్బుతో పాటే మనిషిలో కూడా మార్పు వస్తుంది అనుకుంటా! నా శరీరం కూడా అందం సంతరించుకుంది.

అయితే... అసలు సంగతి ఏమిటంటే... డబ్బుతోపాటు నయం కాని జబ్బును కూడా సంపాదించుకున్నాను. ఆర్నెళ్ళక్రితం డాక్టరు ఇచ్చిన రిపోర్టులో హెచ్.ఐ.వి పాజిటివ్ అని వుంది. నా వేశ్యాజీవితానికి దేవుడిచ్చిన శిక్ష ఇది అనుకుని ఈ జబ్బును వ్యాప్తి చేయకూడదనే ఉద్దేశంతో నా వృత్తిని మానేసాను.

నేను సంపాదించుకున్న డబ్బుతో జీవితాన్ని గడుపుతూ... ఎపుడు ఆహ్వానిస్తుందో తెలియని మృత్యువుకోసం ఎదురుచూస్తున్నాను.

అలాంటి ఈ సమయంలో... ఆ వ్యక్తి, నా పాప ప్రాణాలు పోవడానికి కారణమైన వ్యక్తి కనిపిస్తే... అతనికి శిక్ష వేయకపోతే నా మనస్సుకు శాంతి ఎలా కలుగుతుంది?

అందుకే ఈ రాత్రిని అతనితో గడిపాను. అతనినీ మృత్యువుకు చేరువచేసాను. నేను చేసిన పని తప్పో!... ఒప్పో?... నాకయితే తెలియదు గానీ... ఎన్నాళ్ళుగానో నాలో రగుల్తున్న ప్రతీకారవాంఛ ఇప్పుడు ఈ విధంగా చల్లబడినట్లయింది. నేను రాసిన ఉత్తరంలోని నాలుగువాక్యాలు చదివి అతను బ్రతికినన్ని రోజులు నరకయాతన అనుభవిస్తాడు. తన జీవితంలో వేశ్యల జోలికి మరలా వెళ్ళడు.

ఇంతకంటే 'శిక్ష' అతనికి వేరేం ఏం విధించగలను?

★

## ఖచ్చితమైన సమయాన్ని సూచించే గడియారం -బిగ్‌బెన్

లండన్ నగరంలోని పార్లమెంటు భవనంపైన ఉన్న పెద్ద గడియారాన్ని 'బిగ్‌బెన్' అంటారు. థేమ్స్ నది గట్టుమీద నిర్మింపబడిన ఈ బ్రహ్మాండమైన గంట స్తంభం మూడు వందల పదహారు అడుగుల ఎత్తున వుంటుంది. ఇదే లండన్ నగరానికి పెద్ద గుర్తు. ఈ గడియారానికి ఇరవై మూడు అడుగుల వ్యాసంగల పెద్ద పెద్ద డయల్స్ నాలుగుంటాయి. వీటి మీద అంకెలు ఒక్కొక్కటి రెండు అడుగులు వుంటాయి. గంటల ముల్లు తొమ్మిది అడుగులు, నిమిషాల ముల్లు పద్నాలుగు అడుగులు పొడవు వుంటాయి.

ఒకప్పుడు ఈ గడియారం తిరగడానికి వారానికి మూడుసార్లు ఇద్దరు బలిష్ఠులు ఆరు గంటలసేపు కీ ఇవ్వవలసి వచ్చేది. ఇప్పుడు ఇది విద్యుత్ యంత్రాల సహాయంతో తిరుగుతుంది. ప్రపంచంలోకల్లా అతి ఖచ్చితంగా తిరిగే గడియారం ఇదే! ఎప్పుడూ ఒక సెకను కూడా తప్పు చూపించదు. ఎప్పుడైనా ఒక్క సెకండులో భాగం స్లోగానీ, ఫాస్టుగానీ తిరిగినప్పుడు ఇంజినీర్లు వెంటనే పదమూడు అడుగుల పెద్ద లోలకంపైన పళ్ళెంలో పడికట్టు రాళ్ళను సర్ది సరిచేసేస్తారు. పళ్ళెంలో ఒక పెన్నీ పెడితే చాలు ఇరవై నాలుగు గంటలకి గడియారం 2/5వ వంతు సెకండు ఫాస్టుగా పోతుంది. బ్రిటిష్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్ వారు ప్రసారం చేస్తూండటం వల్ల బిగ్‌బెన్ కొట్టే గంటల శబ్దం ప్రపంచంలో అందరికీ తెలుసు. 1859వ సంవత్సరంలో లండన్ నగరంలో మాత్రమే ఈ గంటల శబ్దం అందరికీ వినిపించేది.

ఎప్పుడైనా చాలా అరుదుగా ఈ గంటల శబ్దాన్ని నిలిపేస్తారు. 'సర్ విన్‌స్టన్ చర్చిల్' మరణించినప్పుడు అంత్యక్రియలు జరిపే రోజున కావాలని ప్రొద్దున్న 9.45 గంటల నుంచి అర్ధరాత్రి దాకా గంటలు కొట్టనీయలేదు. నిలిపేసారు.

అసలు బిగ్‌బెన్ గంట గంటకి గంటలు మాత్రమే కొడుతుంది. ప్రతి పావుగంటకు కొట్టే గంటలు లోపల అమర్చిన నాలుగు చిన్న గంటల నుంచీ బయలుదేరుతాయి. వీటిలో పెద్దది నాలుగు టన్నులు బరువుంటుంది. 'సర్ బెంజమిన్ హాల్' కమిషనర్ ఆఫ్ వర్క్స్‌గా వుంటూన్నప్పుడు ఈ బిగ్‌బెన్ అమర్చబడింది. అందుకనే ఈ గడియారానికి అతని పేరు పెట్టారని అంటారు.

-స్వాతి